# కర్మవాదాన్ని కాల్చెయ్యండి

## గోవిందరాజు సీతాదేవి

చిట్టిబాబుకి అక్క ఇల్లు కాస్త అలవాటు అయింది. కాలేజీకి శలవులు కావటం వల్ల చేసే పని లేకపోవటం వల్ల యింక గోవర్ధనరావుగారి మాటనీ నడకనీ గమనిస్తూ బావ గారు ఇంట్లోలేని సమయం చూసి అక్క దగ్గర……

గోపాలపురం ఓ చిన్న పల్లెటూరు.

గోపాలపురం చిన్న పల్లెటూరే అయినా ఆ వూరికి నాలుగు పక్కలా నాలుగు దేవాలయాలున్నాయి. ఆలయాల్లో దేవుళ్లున్నారు. వారికి పూజలూ పునస్కారాలూ జరగటం విషయంలో యే లోపమూ లేదు అయితే ఆ వూరికి ఒకే ఒక స్కూలుంది. ఆ స్కూలుకి బిల్డింగ్ లేదు. ఆసుపత్రిలేదు. కానీ ఆయుర్వేదం డాక్టరున్నాడు. ఆయనకి ఆ వైద్యంలో అనుభవమూ లేదు ఆ విద్య రానూ రాదు. అయితేనేం ఆ వృత్తి వారసత్వంగా వస్తోంది.

యెవరు వచ్చి ఏ జబ్బు అని చెప్పినా ఒకే మందు (వెల్లుల్లి మందు అంటారు కొందరు గ్రామస్తులు.) ఈ మందు యిచ్చి ఒకటీ రెండు రూపాయలు పుచ్చుకుంటాడు వీరబ్రహ్మచారి. ఆయనకదే జీవనాధారం కూడా. యికపోతే గోపాలపురంలో మరో గొప్పవ్యక్తి గోవర్ధనరావుగారు. గోవర్ధనరావు శ్రీమంతుడు. ఆయనకి పేదవాళ్ళంటే తగని సానుభూతి. అందుకే యెవరు యే కష్టం వచ్చిందని వచ్చినా ఒట్టి చేతులతో పంపడు. అయిదు రూపాయలే వడ్డీగా తీసుకుని వారి కష్టసుఖాలని ఆదుకుంటూ వుంటాడు. ఆయన గొప్ప దైవభక్తుడు. ప్రతి రోజూ కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేసి వూళ్ళోవున్న నాలుగు ఆలయాలలోని దేవుళ్ళనీ దర్శించుకుని వారి పూజలు సరీగా జరుగుతున్నాయో లేదో తెల్సుకుని గానీ తిరిగి ఇల్లు చేరడు. ఇల్లు చేరిన తర్వాత గానీ కాఫీ ముట్టడు.

గోవర్ధనరావుగారి భార్య సుందరమ్మ. మహాపతివ్రత. ఉదయం లేస్తూనే భర్త కాళ్ళు కళ్ళకద్దుకుని గానీ మంచం దిగదు. భర్త కాఫీ తాగిన తర్వాత గానీ కాఫీ తాగదు. ఆవిడ పూజా మందిరంలో అరవై ఆరు దేవతల ఫోటోలున్నాయి. ఆ దేవతలనందరినీ ప్రార్థిస్తూ వుంటుంది తన పసుపు కుంకుమలని చల్లగా మాడమని.

ఆవిడ అమాయక ప్రార్థన ఆలకించిన ఆ దేవతలు గోవర్ధనరావుని యెల్లవేళలా కాపాడుతూ వుంటారు కాబోలు.

ఈవిడ పాతివ్రత్యాన్ని గురించి ఇరుగమ్మలూ పొరుగు అమ్మలూ గొప్పగా చెప్పుకుంటూ వుంటారు. ఈ మాటలు ఆవిడ వినీవిననట్లు వింటూ లోలోపల మహా గర్వపడిపోతూ ఏనుగు యెక్కినంతగా సంబరపడిపోతూ అరచేతిసైజులో నాలుగు తులాల బరువున వున్న మంగళసూత్రాలని పైకి తీసి కళ్ళకి అద్దుకుని పదిలంగా పైట లోపలికి వేసుకుంటూ

'భర్త రాజ్యం తన రాజ్యం' అని శాస్త్రం వూరికే చెప్పారా పెద్దలు. ఆ భర్త యెలాంటి వాడైనా దేవుడిలా కొలవటం 'స్త్రీ ధర్మం' అనుకుంటుంది లోలోపల. సుందరమ్మ పొట్టిగా లావుగా నల్లగా వున్నా ముఖాన రూపాయి కాసంత కుంకుమతో కళకళలాడుతూ వుంటుంది. ఆవిడ రెండు చేతులకీ నిండుగా రంగురంగుల గాజులు చూడముచ్చటగా వుంటాయి.

ఆవిడకి నగలకి కొదవలేదు కానీ అవి ఇనప్పెట్టెలో మూలుగుతుంటాయి. ఇనప్పెట్టె తాళం చెవులు గోవర్ధనరావుగారి పంచ కొంగున ముడిపడి వుంటాయి. అవి తను పెట్టుకోవాలంటే ఆయన యిష్టం కావాలి. స్వయంగా తీసి యివ్వాలి.

'వడ్డాణం కాసుల పేరూ కొత్త మెరుగు మాయనీయకూడదు' అంటాడాయన.

"మనసే తీరలేదు పెట్టుకుందామంటే పెళ్ళిళ్ళుకావాలి. అస్తమానం యెవరి పెళ్ళి జరుగుతుంది" కళ్ళలో ఒంకీల ఒడ్డాణం మెదులుతూండగా అసంతృప్తిగా నిట్టూరిస్తూ వుంటుంది సుందరమ్మ.

యాభైయేళ్ళు దాటినా పిడి రాయిలా వుంటాడు గోవర్ధనరావు. పైసకీ ప్రాణానికీ లంకె ఆయనకి. ఇంట్లో పలహారం యెప్పుడూ చేయనీయడు. గుళ్ళలో యిచ్చిన ప్రసాదం తిని 'చాలు' అనుకునే మనస్తత్వం ఆయనది.

ఇరుక్కీపొరుక్కీ కర్మ సిద్ధాంతాన్ని భోదించటం ఆయన హాబీ.

'మనదేం లేదు. అంతా దైవేచ్ఛ' అని ముగిస్తూ వుంటాడు.

ఇంక ఆ వూళ్ళో వున్న స్కూల్లో మాస్టరుగా పని చేస్తున్న సుబ్బారావూ అతని భార్య శ్రీలక్ష్మి వారి యేకైక పుత్రుడు గణపతీ గోవర్ధనరావు గారింట్లో అద్దెకి వుంటున్నారు.

సుబ్బారావు మితభాషి. గోవర్ధనరావంటే లోలోపల తగని భయం. ఆయన నంది అంటే నంది అనీ పంది అంటే 'పందే' అని కాలాన్ని దొర్లిస్తున్నాడు. శ్రీలక్ష్మి భర్త అంత అమాయకురాలు కాదు కానీ తొందరపడి నోరు పారేసుకోదు. సుందరమ్మతో కలుపుగోలుగా వుంటూ వుంటుంది. శ్రీలక్ష్మికి తల్లి చిన్నప్పుడే పోయింది. తండ్రి కూడా అనారోగ్యంతో వున్నాడని తెల్సి వెళ్ళింది. ఆయన పోవటంతో తనకున్న ఒకే ఒక తమ్ముడిని తీసుకుని తిరిగి వచ్చేసింది.

* * *

గోవర్ధనరావు వీధి అరుగు మీద కొలువు తీర్చి వున్నాడు.

'అక్కా ఇదేనా మీ ఇల్లు' అంటూ వంటెద్దు బండి దిగాడు చిట్టిబాబు.

"ఔనురా, చూడూ ఆయనే ఇంటాయన. నమస్కారం చెయ్యి" అంది శ్రీలక్ష్మి నమ్రతగా.

'నమస్కారమండీ' గోవర్ధనరావునీ ఆయన చుట్టూ వున్న వారినీ చూస్తూ అన్నాడు.

'చిరాయువుగా వర్థిల్లు నాయనా' అంటూ శ్రీలక్ష్మి వైపు తల తిప్పి

"ఏమ్మా నీకు చాలా కష్టమే వచ్చి పడింది. మీ నాన్న పోవటం కాక తమ్ముడి భారం విచారించవల్సిన విషయం. ఏం చేస్తాం. తప్పదుగా మరి భరించి తీరాలి"

శ్రీలక్ష్మి తమ్ముడి భుజం చుట్టూ చెయ్యి వేసి కళ్ళు తుడుచుకుంటూ నిల్చిపోయింది.

"మీ నాన్న మంచానపడి చాలా తీసుకున్నాడటగా. చేసుకున్నవారికి చేసుకున్నంత. కర్మ ప్రకారం యేది ఎప్పుడు యెలా జరగాలో అలా జరగక తప్పదు మరి! యెవరేం చెయ్యగలం యెవరి కర్మకి వారే కర్తలని పెద్దలు చెప్తారు. సరే లోపలికి వెళ్ళమ్మా, వెళ్ళు"

శ్రీలక్ష్మి లోపలికి నడిచింది. తన వెంట తెచ్చుకున్న సామాను ఒక్కొటీ లోపలికి చేర్చుకుంటు న్నాడు చిట్టిబాబు. చిట్టిబాబు అక్కగారి ఇల్లుని పరీక్షగా చూశాడు. మట్టితో కట్టిన ప్రహరీ గోడ పెద్ద దరవాజాకి ఇటూ అటూ యెత్తు అరుగులూ దాటి లోపలికి వెడుతూంటే ఇరవై గజాల వైశాల్యంలో పూల చెట్లూ కూరలపాదులూ అవి దాటితే పెంకుటి వసారా దాని తర్వాత సావిడీ దానిలో సగానికి సరిహద్దుగా యేర్పరచిన తడికా ఆ తర్వాత వంటిల్లూ దాని వెనక పెరడూ. గోవర్ధనరావు తన ఇంటిని సగ భాగం చేసి అద్దెకిచ్చాడని

తెల్సిపోతూనే వుంది.

శ్రీలక్ష్మి ఇల్లు సర్దుకుని కాఫీ చేసి యిచ్చింది తమ్ముడికీ కొడుక్కీ.

'మీ ఇంటాయన నాకు నచ్చలేదక్కా' అన్నాడు కాఫీ తాగుతూ చిట్టిబాబు.

'ఏం? ఏం నచ్చలేదు?'

'మాట తీరు మహా ఘోరంగా వుంది'

''అవెలావున్నా మనకి అనవసరం తమ్ముడూ''



శ్రీలక్ష్మి సంభాషణ తుంచేసింది. చిట్టిబాబు మేనల్లుడిని యెత్తుకుని వాకిట్లోకి వచ్చి కూర్చున్నాడు.

'ఒరేయ్ ఏం చదువుతున్నావురా' గోవర్ధనరావు చుట్ట నోట్లోనే వుంచుకుని ముద్దముద్దగా అన్నాడు.

'నాపేరు చిట్టిబాబు నే చదివేది ఇంటర్ సెకండ్ ఇయర్' సూటిగా చూస్తూ ధాటిగా చెప్పాడు.

'వూ పిట్ట కొంచం కూత ఘనమే' అంటూ గోవర్ధనరావు లేచి వూళ్ళోకి బయలుదేరాడు.

'అక్కా బావా బానే చూస్తారు కానీ యిక్కడ వుండటం అంటే యెలాగో' చిట్టిబాబు దిగులుగా అనుకున్నాడు మనసులో.

''మామయ్యా మామయ్యా అదిగో కోతి కోతి'' గణపతి గంతులేస్తున్నాడు.

చిట్టిబాబు ఆ కోతిని చూడసాగాడు. దాని ముఖం అచ్చంగా గోవర్ధనరావుగారి ముఖంలా అన్పించసాగింది.

చిట్టిబాబుకి తెలియకుండానే నవ్వు వచ్చింది. ఇంతలో స్కూలునించి బావగారు వస్తూ కన్పించారు.

''చిట్టిబాబూ జాగ్రత్తగా వచ్చేశారుగా'' అంటూ సుబ్బారావు దగ్గరగా వచ్చాడు.

* * *

చిట్టిబాబుకి అక్క ఇల్లు కాస్త అలవాటు అయింది. కాలేజీకి శలవులు కావటం వల్ల చేసే పనీ లేకపోవటం వల్ల

ఇంక గోవర్ధనరావుగారి మాటనీ నడకనీ గమనిస్తూ బావగారు ఇంట్లో లేని సమయం చూసి అక్కగారి దగ్గర అచ్చంగా ఆయనలా గొంతు మార్చి నడిచి చూపిస్తూ శ్రీలక్ష్మిని నవ్వుల్లో ముంచెత్తించటం హాబీ అయిపోయింది చిట్టిబాబుకి.

ఒకరోజు గోవర్ధనరావుగారి చాకలి లబోదిబో అంటూ పరుగున వచ్చాడు.

"అయ్యగోరూ మీ పాడి గేదె నా పంట పొలంలో పడ్డాదండి. నా నోటి కాడి కూడు సొగానికి సొగం పోయింది బాబో...మీ జీతగాడి మక్కెలిరక్కొట్టండి బాబో రోజూ బర్రెని ఒదులుతున్నాడండి బాబో పేదోడినండీ"

గోవర్ధనరావుగారు చిదానందస్వామిలా చాకలిమాటలు వింటూ అప్పుడే అక్కడికి వచ్చిన భార్య ముఖంలోకి చూశారు.

"వీడి చేను మేసే కాబోలు సేరుపాలు యెక్కువిచ్చింది" అన్నట్లుగా

'అలాగే అనుకోవాలి మరి' ఆవిడ కళ్ళతోనే చెప్పింది.

ఆయన ముఖంలో గమ్మత్తయిన సంతృప్తి కన్పించసాగింది. నోరు మాత్రం వేదాంతం వల్లిస్తోంది.

"ఏమిటోరా అది గొడ్డు మరి. ఇంకోళ్ళ చేనని దానికి తెలుసా? తినకూడదని తెలుసా? దాన్ని కొట్టి ప్రయోజనం యేమిటి చెప్పు. నిజం చెప్పాలంటే నీకా పంట ప్రాప్తం లేదనుకో. నీ కర్మ సరిగా వుంటే యిలాంటివి జరగవు. వెళ్ళు నే మా పాలేరుగాడిని మందలిస్తాలే"

చాకలి రంగన్న కళ్ళనుండి జలజలా రాలే కన్నీళ్ళని తలకి చుట్టుకున్న చిరుగుల తువ్వాలుతో తుడుచుకుంటూ వెళ్ళిపోయాడు.

ఇదంతా తన వాటాలోనించి శ్రీలక్ష్మి చిట్టిబాబూ సుబ్బారావూ చూస్తునే వున్నారు.

'వీడి కర్మసిద్ధాంతం కాలిపోనూ' అనుకుంది శ్రీలక్ష్మి. మనసులో సుబ్బారావు మాష్టారు ఏమనుకున్నారో తెలియదు కానీ చిట్టిబాబు గుండె మండింది.

కడుపు నిండా తినే ఈయనకి ఆ పేదవాడి ఆకలి బాధ తెలియాలంటే ఎలా! ఎలా?

ఆలోచించసాగాడు.

నాలుగురోజుల తర్వాత గోవర్ధనరావుగారి ఆవు పలుపు వూడతీసుకుని వాకిట్లో వున్న పూలమొక్కలన్నీ పెరట్లో కాపుకి వచ్చిన కాయగూరపాదులనీ అరటి చెట్లనీ చక్కగా మేసి మళ్ళీ కట్టుకొయ్యదగ్గర పడుకుని నెమరువేయసాగింది.

తెల్లవారి లేస్తూనే సుందరమ్మ తులసి చెట్టు చూసి గుండెలు బాదుకుంది. ఆ గోలకి లేచిన గోవర్ధనరావు పెరడూ వాకిలి చూసి నిప్పులు కక్కసాగాడు.

పలుపు తీసుకుని పాలేరుని బాదాలని ప్రయత్నించాడు. వాడు ప్రాణం అరచేత పట్టుకుని పారిపోయాడు.

'ఏమైందండీ' అంటూ కళ్ళు నులుముకుంటూ లేచి వచ్చిన చిట్టిబాబు ఆయన జవాబు విని తన విచారాన్నీ సానుభూతినీ గుప్పించి ఆఖరున అన్నాడు.

"ఏమిటో అంతా దైవేచ్ఛ. లేకుంటే మీరు ఎరువూ నీళ్లు పోసి రెక్కలు ముక్కలు చేసుకుపెంచిన పచ్చని చెట్టూ పాదులూ ఒక్కరోజులో యెడారిలా అయిందంటే కర్మ కాక మరేమిటీ. అయితే ఒక్కటి అనుకుని మనం తృప్తి పడాలి. అదేమిటంటే మన పాదులూ పూల చెట్లూ మన ఆవే మేసింది కనక కర్మలో కర్మ కాస్త మంచే అనుకోవాలి! ఏమంటారు?"

ఆఫ్టాల్ ఇంటర్ చదివే బెత్తెడు వెధవ తన మాటని అనుకరిస్తూ అనటం ఆయనని నిప్పులు తొక్కిన కోతిలా చేసింది.

"ఏరా గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించినట్లు ఏమిటీ నీ వరస" వురిమి చూశాడాయన.

"అమ్మమ్మా మీరలా అపార్థం చేసుకోకండి. నేనూ మీలా కర్మ సిద్ధాంతిని"

'ఆపు నీ సొద' గావుకేక పెట్టాడు గోవర్ధనరావు.

"ఆపమంటే ఆపక చస్తానా గోవర్ధనరావుగారూ"

"ఒళ్ళు కాలి ఒకడు యేడుస్తూంటే..." మిగతా మాట పూర్తి చేయకుండానే చిట్టిబాబు నోటి మీద చెయ్యిపెట్టుకుని తమ వాటాలోకి వచ్చేశాడు.

శ్రీలక్ష్మి నోరు కొట్టుకుంది. సుబ్బారావు "గోడ కుర్చీ వెయ్యి" అన్నాడు.

'వెయ్యను గాక వెయ్యను' అంటూ బట్టలు సర్దుకుని బస్తీకి వెళ్లి మళ్ళీ ఆరునెలల తర్వాత తిరిగి వచ్చాడు చిట్టిబాబు.



### టైం

"టైమెంతయిందయ్యా"
అడిగాడో పెద్దమనిషి అరటి పళ్ళు అమ్ముకుంటున్న వాడ్ని.
"డజన్" ఠక్కున చెప్పాడు, అరటిపళ్ళు అమ్మేవాడు పన్నెండు గంటలయిన వాచీవైపు చూస్తూ.

—యస్.డి. గిరి (అనంతపురం)

* * *

గోవర్ధనరావుగారింట్లో ఓ పద్నాలుగేళ్ళ అందమైన అమ్మాయి తిరుగుతూ కన్పించింది చిట్టిబాబుకి.

'ఎవ్వరా గణపతీ' మేనల్లుడిని పిలిచి అడిగాడు.

"స్వర్ణ" అన్నాడంతే. ఎవరీ స్వర్ణ అక్కని అడిగాడు.

"సుందరమ్మగారి సవతి చెల్లెలుట. పాపం తల్లితండ్రిని పోగొట్టుకుని అక్క పంచన చేరింది" చెప్పింది శ్రీలక్ష్మి.

'అయ్యో పాపం' జాలిపడింది చిట్టిబాబు మనసు.

స్వర్ణ అందమైనదీ తెలివిగలదీ. చక్రాల్లాంటి కళ్ళు బారెడు జడ పిరుదులని దాటి ఆ పిల్ల నడుస్తూంటే అటూ ఇటూ కదులుతూ అదో విధమైన అందాన్ని సంతరించి పెడుతోంది. స్వర్ణ తలంటుకుని జుత్తు ఆరబెట్టుకుంటూంటే మరీ మరీ చూడాలని అన్పిస్తూ వుంటుంది చిట్టిబాబుకి.


స్వర్ణ సరదాగా మాట్లాడుతూ తనని తనే పరిచయం చేసుకుని తన చదువు తల్లి అనారోగ్య కారణంగా యెలా ఆగిపోయిందో చెప్పి "మళ్ళా పరీక్షకి కట్టాలని వుంది. కాస్త నాకు తెలియనిది చెప్పరూ" అంటూ నాలుగురోజులు పాఠాలు చెప్పించుకుంది.

అయిదో రోజు ఆ పుస్తకాలన్నింటినీ పెరట్లో వేసి నిప్పు అంటించేశాడు గోవర్ధనరావు.

"చదివింది చాలు స్వర్ణా ఆపేసెయ్ నీ సతుకు" గోవర్ధనరావు కంచుకంఠం ఖంగ్‌న విన్పించింది చిట్టిబాబుకి.

అరక్షణంలో వెళ్ళి ఆయన గొంతు నులిమి చంపెయ్యాలన్నంత ఆవేశం వచ్చేసింది చిట్టిబాబుకి.

### లెటర్స్





## స్కూలు

"ఈ రోజు స్కూల్లో ఏం చెప్పార్రా!" అప్పుడే స్కూల్ నించి వచ్చిన సోముని అడిగాడు రాఘవయ్య.

"రేపు .. ఎల్లుండి సెలవని చెప్పారు" చెప్పాడు సోము.

—బి. రామసతీష్ పాత్రో (చినమేరంగి)

అంతే లేచా డు

శ్రీలక్ష్మి తమ్ముడి భుజాన్ని పట్టి ఆపింది.

'వాళ్ళ గోల మనకెందుకురా' అంది.

'స్వర్ణ నా ఫ్రెండ్'

"కావచ్చు కానీ, స్వర్ణ గోవర్ధనరావు మరదలు. ఆ పిల్ల భవిష్యత్తు ఆయన చేతిలో వుంది. ఆయనకి కోపం తెప్పించి ఆ పిల్లకి అపకారం చెయ్యకు"

చిట్టిబాబు ఆగిపోయి ఆలోచించసాగాడు. స్వర్ణతో పరిచయం పెరగసాగింది. ఇద్దరి మనసుల్లో యేదో అభిమానం ఆత్మీయతా భావం యెక్కువ కాసాగింది. స్వర్ణ తన బాల్యం గురించీ ప్రస్తుత పరిస్థితి గురించీ చిట్టిబాబుతో చెప్పకోసాగింది.

చిట్టిబాబు బస్తీకి వెదుతున్నాడు. వస్తున్నాడు. కాలం కదిలిపోతూ వుంది. చిట్టిబాబు డిగ్రీ అయింది వుద్యోగ ప్రయత్నంలో పడిపోయాడు.

* * *

"స్వర్ణ పెళ్ళికెదిగింది. దాన్ని ఓ అయ్య చేతిలో పెట్టి కన్యాదాన ఫలితం దక్కించుకుందాం" అంది సుందరమ్మ భర్తకి కాళ్ళ నొక్కుతూ.

"నాకు పిల్లలు కావాలి. స్వర్ణని నేనే పెళ్ళాడతాను" దృఢంగా అన్నాడు గోవర్ధనరావు.

"ఏమిటీ?" ఆవిడ మాటలింకేం వినిపించలేదు స్వర్ణకి. దడదడలాడే గుండెని అదిమిపట్టుకుని ఆ రాత్రి సమయంలో పెరట్లో వున్న నూతిలో దూకేసింది.

సుబ్బారావు యిది చూశాడు. నిండు ప్రాణం నిలువునా తీసుకునే ఆ పిల్ల ప్రయత్నం చూసి భరించలేక లేని ధైర్యాన్ని తెచ్చుకుని నూతిలోకి దిగాడు. స్వర్ణని పైకి తేగలిగాడు.

స్వర్ణ ఆత్మహత్యా ప్రయత్నం కంటే పిరికి సుబ్బారావు రక్షించటం అవమానాన్నీ ఆగ్రహాన్ని కల్గిస్తోంది గోవర్ధనరావుకి.

తెల్లవారేసరికి ఈ వార్త వూరంతా పాకిపోయింది.

'నీకిదేం పోయే కాలమయ్యా' అని గోవర్ధనరావుని ముఖం మీదే అడిగారు కొందరు. ఈ అవమానం మింగి క్రూరంగా చూశాడు స్వర్ణవంక.

'నీ పెళ్ళి చేస్తానే' అన్నాడు కర్కశంగా. యేవేవో సంబంధాలు చూసినట్లే చూసి ఓ శ్రీమంతుడిని ఖాయం చేశాడు. పెళ్లి లగ్నం ఖాయం అయింది కానీ పెళ్లి కొడుకు వచ్చి స్వర్ణని చూడలేదు.

'ఇదేమిటే' అడిగింది సుందరమ్మ.

'అదంతే' పెళ్లి పనులు త్వరగా చేసి తగలడు' అన్నాడు.

గోవర్ధనరావు మరదలి పెళ్ళికి గొప్పగా చేస్తూన్న ఏర్పాట్లని చూసి వూరువూరంతా ఆశ్చర్యపోతూన్నారు. పెళ్ళిరోజు దగ్గరపడిన కొద్దీ స్వర్ణ మనసులో తుఫాను వీచసాగింది. తన పరిస్థితిని తెల్పుతూ చిట్టిబాబుకి వుత్తరం రాసింది. అతని రాక కోసం వెయ్యికళ్ళతో చూస్తూ వుంది.

* * *

స్వర్ణని పెళ్ళి కూతుర్ని చేశారు. పెళ్లికొడుకు విడిదికి వచ్చాడంటూ పరుగెత్తారు ఆడవాళ్ళు. గణపతి బాణంలా దూసుకువెళ్లి అలానే తిరిగి వచ్చి స్వర్ణ చెవిలో వూదేశాడు.

'నాలుగు అడుగులు యెత్తు కూడా లేని మరుగుజ్జు అనాకారి పెళ్లికొడుకు' అని

పెళ్ళికొడుకు తన కోసం పంపిన నగలని చూస్తూ కూర్చున్న స్వర్ణ వాటిని ఒక్క తన్ను తన్నింది. అప్పుడే ఆ గదిలోకి వస్తున్న గోవర్ధనరావు కాళ్ళ ముందుకు వెళ్లి పడ్డాయి అవి. యింతలో ఎవరో వచ్చి ఆయన చెవిలో చెప్పారు చిట్టిబాబు విడిదిలోకి వెళ్ళాడనీ పెళ్లి కొడుకు సామాను సర్దేస్తూ నిన్ను తనిచ్చిన డబ్బునీ నగలనీ తెమ్మని చెప్పాడనీ" గోవర్ధనరావు నెత్తి మీద పిడుగు పడింది.

విడిదిలోకి వెళ్లాడు తలవేలాడేసుకుని వస్తూనే స్వర్ణగదిలోకి ఇద్దరు పనివారితో వెళ్లి లోపలి ఘడియ బిగించేశాడు.

బలిపశువు చేసే ఆర్తనాదంలా వినిపిస్తోంది స్వర్ణ గొంతు.

చిట్టిబాబు యింక భరించలేకపోయాడు, తడిక విరగదీసుకుని మరీ స్వర్ణని చేరాడు. స్వర్ణ ఆకారాన్ని చూసిన చిట్టిబాబు సింహంలా గర్జించాడు.

'ఓ మహాపతివ్రతామతల్లీ సుందరమ్మా ఒక్కసారిలా రా" అంటూ గోవర్ధనరావు చేతిలోని మంగలికత్తిని లాక్కున్నాడు.

చిట్టిబాబు అరుపులకి సుందరమ్మతో బాటు ఎందరో వచ్చి చేరారు. స్వర్ణ ఆకారాన్ని చూస్తూనే కళ్ళు గట్టిగా మూసేసుకున్నారు కొందరు.

'ఎంత కిరాతకం' అందరి నోటా యిదే మాట.

"సుందరమ్మగారూ ఇదిగో స్వర్ణని నే పెళ్ళాడుతున్నాను. ఈ పసుపుకొమ్ము కడుతున్నాను. యిప్పుడు అడుగుతున్నాను అధికారికంగా నీ భర్తలోని కిరాతకబుద్ధిని చూశావుగా యిప్పుడు చెప్పు! దానికి శిక్ష ఏమిటి?" సిగ్గుతో కుంచుకుపోతూ స్వర్ణ నెత్తి నిండా కప్పుకున్న పైట కొంగుని లాగి ఒకే ఒక్క క్షణం చూశాడు. స్వర్ణ అందమైన జుట్టుని కత్తిరించి నున్నగా చేయాలన్న ప్రయత్నం సగం ఫలించి మిగతా సగం ఆగిపోయింది.

సుందరమ్మ కళ్ళు విస్ఫులింగాలు విరజిమ్ముతున్నాయి. అంతే ఆదిశక్తిలా అయింది. గోవర్ధనరావు గుండెలో దిగిపోయింది మంగలి కత్తి. ఆ కత్తిని పైకి లాగి చివ్వున చిమ్మే రక్తాన్ని చూస్తూ అంది.

"ఆడదాన్ని యిలా అవమానిస్తావురా! నీ కర్మవాదం కాల్చా"

*

### ఇంట్రెస్ట్

*శోభ*

